POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 19

బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

వార్షిక చందా 300/-రూ॥

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

11 మే 2017, 14 షఅబాన్ 1438 హి.ఖ, 11 హిజ్రత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**నేను మరియమ్మ కుమారుడైన ఏసును చాలా గౌరవించెదను. ఎందుకనగా ఇస్రాయీలీ పరంపరంలో చివరి సంపూర్ణ ఖలీఫాగా మసీహ్ అవతరించినట్లే, నేను కూడ ఇస్లాం ధర్మములో చివరి సంపూర్ణ ఖలీఫాను. మూసా పరంపరలో మరియమ్మ కుమారుడైనా ఏసు మసీహ్ మౌవూద్ కాగా, ముహమ్మదియ్య పరంపరలో నేనే మసీహ్ మౌవూద్‌ను. అందుకే అతని ప్రతి నామమైనందున నేను అతనిని గౌరవిస్తున్నాను. నేను మరియమ్మ కుమారుడైనా ఏసును గౌరవించడం లేదని నాపై నిందలు వేయువారు ఉపద్రవములను సృష్టించువారు. దాంభికులు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీరు నిశ్చయముగా గుర్తుంచుకోగలరు! మరియమ్మ కుమారుడైనా ఏసు పరమపదించాడు, కాశ్మీర్ లోని శ్రీనగర్ ఖానియార్ వీధిలో వారి సమాధి గలదు. అల్లాహ్ తాలా కూడ తన పవిత్రమైన గ్రంథములో వారి మరణంను గూర్చిన వార్త నందించెను. ఒకవేళ ఆ సూక్తి యొక్క భావం మరొకటైనచో మరియమ్మ కుమారుడైనా ఏసు మరణం గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడ పేర్కొనబడినది?. వారి మరణంను సూచించు సూక్తుల భావం మన వ్యతిరేకుల ఆలోచనల ప్రకారం మరొకటైనచో దాని అర్థం పవిత్ర ఖుర్ఆన్‌లో వారు ఎప్పుడు మరణించాడనే విషయంను తెల్పు సూక్తులే లేవు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణ విషయమును ప్రస్తావించి, ఏసు మరణంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడ ప్రస్తావించక పోవడంలో గల ఆంతర్యమేమిటి?. ఒకవేళ ఈ క్రింది సూక్తిలో ఏసు మరణంను గూర్చి తెల్పబడినచో " **ఫలమ్మ తవఫ్ఫైతని కుంత అంత రఖీబ అలైహిం**" ఈ సూక్తి విశదీకరించు నదేమనగా క్రైస్తవులు తమ ధర్మమును అనుసరించడం వీడుటకు ముందే ఏసు పరమపదించాడు. ఒకవేళ "**ఫలమ్మ తవఫ్ఫైతని**" యొక్క భావం ఈ ప్రాపంచిక శరీరంతో సజీవంగా ఏసును ఆకాశంపైకి తీసుకవెళ్ళినచో ఇంత గొప్ప విషయాన్ని మరి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఎందుకు ప్రస్తావించలేదు?. అతడు సజీవంగా యున్నాడనే ఆలోచన లక్షల మంది జనులను నాశనం చేసినది. ప్రజలు అన్యారాధులుగా, ధర్మేతరులుగా మారవలెనను ఉద్దేశముతోనే అల్లాహ్ తాలా వారిని సదా సజీవులుగా ఉంచుటకు నిశ్చయించుకున్నాడా?. అలా అయినచో ఇందులో ప్రజల తప్పు ఏమియు లేదు. తప్పంతయు కేవలం అల్లాహ్‌దే. ఎందుకనగా ప్రజలు మార్గభ్రష్టులు కావలెనను ఉద్దేశంతోనే ఈ విధముగా చేసాడన్న మాటా!. ఏసు మరణించాడని విశ్వసించనిదే క్రైస్తవ ధర్మపు సిద్ధాంతాలు అంతమొందించబడవని గుర్తుంచుకొనుము. ఖుర్ఆన్ బోధనలకు విరుద్ధముగా అతడు సజీవముగానే యున్నాడని విశ్వసించుటలో గల ప్రయోజనమేమిటి?. అతనిని మృతి చెందనివ్వుము, అందులోనే ఇస్లాం ధర్మ జీవనం గలదు. అల్లాహ్ తాలా తన వాఖ్యము ద్వారా మసీహ్ మరణంను వెల్లడించెను. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ దర్శన యాత్రలో వారిని మృతులలో చూసిరి. అయినా కూడ మీరు మీ అభిమతంను వదిలివేయుటకు సిద్ధపడరా?. మానవుల వాఖ్యములకు పవిత్ర ఖుర్ఆన్ యొక్క పావనమైన సూక్తులపై ప్రాధాన్యతనిచ్చెదరా?. ఇదేమి ధర్మము. ఏసు మృతులలో ఉన్నాడని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాక్ష్యమివ్వడమే గాకుండా స్వయముగా వారు మరణించి నా కన్న పూర్వము అవతరించిన వారెవరు సజీవంగా లేరని స్వయముగా నిరూపించారు. మన వ్యతిరేకులు ఏ విధముగానైతే పవిత్ర ఖుర్ఆన్ బోధనలను వదిలి వేయుచున్నారో, అదే విధముగా సాంప్రదాయ విధానాలను కూడ తుంగలో త్రొక్కుచున్నారు. ఎందుకనగా మరణించడం కూడ మన ప్రవక్త సంప్రదాయమే. ఒకవేళ ఏసు సజీవంగా ఉన్నచో, అట్టి పరిస్థితులలో మన ప్రవక్త మరణించినచో ఇందులో మన ప్రవక్త గౌరవమునకే భంగం వాటిల్లును. అందుకే మీరు ఏసు మరణంను స్వీకరించనంత వరకు మీరు సాంప్రాదాయ బద్దులుగా గుర్తించబడరు, పవిత్ర ఖుర్ఆన్ అనుచరులుగా ప్రకటించుకోలేరు. నేను హజ్రత్ ఈసా అలైహిస్సలాం గౌరవాన్ని కించపర్చుడం లేదు. కాని మసీహ్ ముహమ్మది, మసీహ్ మూస్వీ కన్న గొప్పవాడని అల్లాహ్ తాలా నాకు తెలుపడం జరిగినది. కావున నేను మరియమ్మ కుమారుడైన ఏసును చాలా గౌరవించెదను. ఎందుకనగా ఇస్రాయీలీ పరంపరంలో చివరి సంపూర్ణ ఖలీఫాగా మసీహ్ అవతరించినట్లే, నేను కూడ ఇస్లాం ధర్మములో చివరి సంపూర్ణ ఖలీఫాను. మూసా పరంపరలో మరియమ్మ కుమారుడైనా ఏసు మసీహ్ మౌవూద్ కాగా, ముహమ్మదియ్య పరంపరలో నేనే మసీహ్ మౌవూద్‌ను. అందుకే అతని ప్రతి నామమైనందున నేను అతనిని గౌరవిస్తున్నాను. నేను మరియమ్మ కుమారుడైనా ఏసును గౌరవించడం లేదని నాపై నిందలు వేయువారు ఉపద్రవములను సృష్టించువారు. దాంభికులు. నేను మసీహ్‌తో పాటు అతని నలుగురు సోదరులను కూడ గౌరవిస్తున్నాను. ఎందుకనగా ఆ 5 గురు ఒకే తల్లికి జన్మించిన వారు. అంతేగాకా నేను మసీహ్ గారి ఇద్దరు సోదరీమణులను కూడ పవిత్రులని భావిస్తున్నాను. ఎందుకనగా వీరందరు మరియమ్మ తుబూల్ సంతానమే. మరియమ్మ గర్భినిగా ఉండి వివాహం చేసుకోనుటకు సముఖత చూపలేదు. అందుకే వారు కీర్తించబడుచున్నారు. ఆ తరువాత ఎందరో ధార్మిక పెద్దల సలహా, సూచనల మేరకు గర్భినిగా యున్నా కూడ వివాహం చేసుకొనుటకు వారు సిద్ధమైరి. మొత్తానికి తౌరాత్ బోధనలకు విరుద్ధముగా గర్భినిగా యుండి వివాహం ఎలా చేసుకున్నదని మరియు బతూల్ యొక్క సాంప్రదాయములను ఎందుకు వదిలి వేసినదని, బహు భార్యత్వమునకు ఎందుకు పునాది వేసినదని ప్రజలు వారిని నిందించెదరు. అనగా వడ్రంగి యూసూఫ్‌కు ముందుగానే వివాహమై భార్య ఉన్న కూడ అతనిని పెళ్ళి చేసుకొనుటకు ఎందుకు సముఖతను చూపినది. ఇవన్నియు కొన్ని తప్పని పరిస్థితులలో జరిగాయని నేను భావిస్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో వారిని నిందించకుండా వారికి మానవత్వంను పంచాలి. (రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 16-18)

## 123 వ జల్సా సాలానా ఖాదియాన్ 29, 30, 31 డిసెంబర్ 2017 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్.

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ123 వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 29, 30, 31 డిసెంబర్ 2017 (శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు ఇప్పటి నుండేప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమయిన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, మనందరికి అల్లాహ్ ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయుము, జజాకుముల్లాహ్ వ అహ్సనల్ జజా. (నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పుడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇదొక నిదర్శనము. ఒక కుగ్రామము నుండి వెలువడిన పిలుపు నేడు ప్రపంచములోని ప్రతి గ్రామము, పట్టణములో మారుమ్రోగుచున్నది. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తించబడునని ఒక సాధారణ వ్యక్తి ఆలోచించలేడనే విషయమును మనము తలచుకున్నప్పుడు దీని స్థాయి మరింత అధికమగును. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తింపు పొందు ఒక సమయము వచ్చునని, ఇది అల్లాహ్ తాలా సహాయముతో విస్తరించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనములలో, తమ ఉపదేశములలో అల్లాహ్ తాలాతో వార్తనందుకొని ఎంతో నమ్మకముగా తెలిపిరి. వారొకసారి ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఈ సంస్థను వ్యాపింపజేయుచున్నాడు, ఈ సంస్థను ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా తలచెను. మరొక కథనము ప్రకారము వారిట్లనిరి. క్రమ క్రమంగా అల్లాహ్ తాలా ఈ సంస్థను పెంచును. తుదకు ఇది అన్నిటిపై విజయము సాధించును. క్రమంగా చేయుట అల్లాహ్ తాలా సాంప్రదాయము. మన జమాఅత్ ప్రగతి చెందుచున్న విధముగా ఏ వృక్షము ఫలమునందించదు. ఇది అల్లాహ్ తాలా సంకేతము, మహిమ.

మేము ఈ విశ్వాసముపైనే యున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు ప్రతి అహ్మదీ నిశ్చయముగా ఈ విశ్వాసముపైనే యుండును. ఒక చిన్న, మారుమూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపును అల్లాహ్ తాలా కేవలము 125 సం॥లలోనే ప్రపంచములోని నలుమూలలకు వ్యాపింపజేయడమే కాక విధేయుల సంస్థలను స్థాపించు చున్నాడు. అవి వారి పట్ల విధేయత, విశ్వసనీయతలో పెరుగుచున్నవి. ఆ అల్లాహ్ తాలాయే తన అనుగ్రహముతో ఆపదలు దూరము చేయడంతో ఈ సంస్థ అన్నిటిపై విజయము సాధించునను విషయము కూడ పూర్తి అగును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు ఈ సంస్థ వ్యాపించుచున్న కాలము నుండి మనము వెళ్లుచున్నాము. ఇప్పుడీ క్రమేణ ప్రగతి ప్రపంచానికి కూడ కనిపించుచున్నది. అందుకే ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థ అని ఈ పాత్రికేయుడు నన్ను ప్రశ్నించెను. వేరే ప్రాంతములలో ఈ ప్రశ్న అడుగుతారు. అహ్మదియ్య జమాఅత్ అతి వేగముగా ప్రగతి చెందుచున్నదని అంగీకరింతురు. నిస్సందేహముగా ఆపదలు కూడ ఎదురగుచున్నవి. కాని బైఅత్‌ల గురించి, బైఅత్ చేయు వ్యక్తుల సంఘటనలను తెలుపు ప్రపంచ నలుమూలల నుండి వచ్చుచున్న నివేదికలను చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకత ఎంత వరకు చేరినదని, అల్లాహ్ తాలా వారి సహాయములో ఎటువంటి దృశ్యములను చూపుచున్నాడని ఆశ్చర్యము కలుగును. ఇదొక మానవ సృష్టి అయినచో ఎప్పుడో అంతము కావలసియుండెను, దీని అసత్య రహస్యము బహిర్గతము కావలసియుండెను, కాని ఇది అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా ప్రగతిని చూపుచున్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతము చూపుచున్నాడు, ప్రజలను ఎలా పట్టుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లోకి తీసుకొచ్చుచున్నాడో చూచి ఆశ్యర్యము కలుగును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో సత్య స్వప్నములు అధికమగుచున్నవి. స్వప్నము ద్వారా ప్రజలకు తెలుపాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నట్లు తెలియుచున్నది. ఆకాశములో మిడుతల వలె దేవదూతలు సంహరించుచున్నారు. నమ్ముము, నమ్ముమని వారు హృదయములలో ఆలోచన కలిగించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సత్యమైన అవతారులని, ప్రవక్త అని తెలుపుటకు అల్లాహ్ తాలా మసీహ్, మహ్ది తరువాత ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. అది కూడ అల్లాహ్ తాలా సహాయము పొందుచున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును కొనసాగించును. ఖలీఫాలను కూడ స్వప్నములో చూపించి మార్గదర్శనము చేయును.

సత్యమును అర్థము చేసుకొంటున్న వీరు అదృష్టవంతులు. వారి హృదయ స్థితిని చూచి అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేయును. ఇప్పుడు తెలిపిన కొందరి వ్యక్తుల సంఘటనలతో ఇది స్పష్టమైనది. కాని తమను ధార్మిక విద్యావంతులని భావించు వారు దీని నుండి దూరముంటున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను. ఇక్కడ కూర్చున మీపై, ప్రపంచములో వ్యాపించియున్న వారిపై కూడ అల్లాహ్ తాలా ఉపకారము గలదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము అల్లాహ్ తాలా మీకందించెను. నేనింతకు ముందు అనేక సార్లు చెప్పినట్లు మనము అల్లాహ్ తాలా ఈ ఉపకారమును గుర్తుంచుకోవలెను, అందుకు కృతజ్ఞతలు తెలుపవలెను.

జమాఅత్‌లో చేరిన వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మన జమాఅత్‌నే చూడుము. వీరంతా మన వ్యతిరేకుల నుండే వచ్చిరి. ప్రతి రోజు బైఅత్ చేయుచున్నవారు వారిలో నుండే వచ్చుచున్నారు. వీరిలో ప్రతిభ, అనుగ్రహము లేనిచో ఎలా వచ్చుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయువారి ఇటువంటి అనేక ఉత్తరములు వచ్చుచుండును. గతములో నేను దూషించేవాడిని, కాని నేనిప్పుడు పశ్చత్తాపము చెందెదను, నన్ను క్షమించగలరు.

నేడు కూడ అనేకుల వైఖరి వ్యతిరేకంగా యుండెను. కానిప్పుడు విధేయతలో ప్రగతి చెందుచున్నారు.

జమాఅత్ ఈ సంకేతములను చూస్తున్నది. నిస్సందేహముగా ఈ సంఘటనలు మన విశ్వాసమును మరింత దృఢపరచును. హృదయములను కాంతివంతము చేయుటకు నమ్మక శక్తిని పెంచుట, తమ విశ్వాసములను దృఢపరచవలసిన అవసరమున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించిరి. మన నమ్మక శక్తి పెరుగుచున్నదా? మన హృదయములు కాంతివంతమగుచున్నాయా ? ధర్మము వైపు మనకు ఆకర్షణ గలదా ? మనము ఇస్లామీయ ఆజ్ఞలను పాటించుచున్నామా ? అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

మన ధార్మిక స్థితులవైపు దృష్టి మళ్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుము. అల్లాహ్‌తో ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసుడెన్నడు దేవునితో నిరాశపడడు. దేవునితో నిరాశ చెందుట అవిశ్వాసుల అలవాటు. మన దేవుడు علی کل شیء قدیر అనగా సర్వశక్తిమంతుడు. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును చదువుము. నమాజులను అతి శ్రద్ధతో చదువుము. దాని భావమును కూడ అర్థము చేసుకొనుము. తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను సాధారణ పుస్తకముగా భావించి చదవకుము. దానిని అల్లాహ్ తాలా ప్రవచనమని చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లే నమాజ్‌ను చదువుము. మీరు చేయవలసిన దుఆలను నమాజ్‌లో చేసుకొనుము. దుఆ నియమములను దృష్టియందుంచుకొనుము. అర్థము చేసుకొంటూ మొత్తం నమాజ్ అనువాదమును చదువుము. నమాజ్‌ను చిలుక వలె చదివినంత వరకు ఒక వ్యక్తి నిజమైన ఏకదైవారాధకుడిగా కాలేడు. ఉన్నత స్థాయికి చేర్చు ప్రభావము అతనిపై పడదు, తట్టు తగలదు. దేవునికి ఎవరు సమానులు లేరని, సాటి లేరని విశ్వసించుము. తమ ఆచరణతో కూడ దీనిని నిరూపించి చూపుము.

మనము దేవునితో తమ సంబంధమును దృఢపరచు అనుగ్రహము మనందరికి అల్లాహ్ తాలా కలిగించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగు గాక! జమాఅత్‌లో క్రియాశీల, గట్టి భాగమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయువారమగుదుము గాక! అల్లాహ్ తాలా వరములకు సదా వారసులగుచు పోవుదుము గాక! (ఆమీన్)

**దైవ శిక్ష నుండి మోక్షము పొందు, క్షమాపణ, మంచి ముగింపు, దైవ వాగ్దానము పూర్తి అగుటకు, ప్రళయ దినమున అవమానము నుండి తప్పించుకొనుటకు దుఆ**

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. ఈ దుఆలు అవతరించినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రోధించుచు నమాజ్ ప్రారంభించిరి. వారికి నమాజ్ సమాచారమందించుటకు హజ్రత్ బిలాల్ (రజి.) వచ్చినప్పుడు రోధనకు కారణము అడిగిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. రాత్రి ఈ సూక్తులు నాపై అవతరించినవి. ఈ సూక్తులను చదివి వీటి గూర్చి ఆలోచించనివాడు ఎంతో దౌర్భాగ్యుడు. రోజు రాత్రి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులను పఠించేవారని కథనముల ద్వారా తెలియుచున్నది. ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని చివరి సూక్తులను రాత్రి చదివిన వ్యక్తికి రాత్రంతా నమాజ్ చదివినంత పుణ్యము లభించును. (తఫ్సీరె ఖుర్తబీ సంపుటి 4 పుట 310)

رَبَّنَا مَا خَلَقْتَ هَٰذَا بَاطِلًا سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ

(ఆలె ఇమ్రాన్:192) అనగా ఓ మా పోషకుడా! నీవు దీనిని (విశ్వాసమును) ఉద్దేశ రహితముగా పుట్టించలేదు. పవిత్రుడవు నీవు. కనుక నరకాగ్ని శిక్ష నుండి మమ్ము రక్షింపుము. (అని ప్రార్థింతురు.)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

# జుమా ప్రసంగము

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా అధికారికంగా జమాఅత్‌ను స్థాపించక ముందు నుండి మరియు బైఅత్ పరంపర ప్రారంభించడానికి పూర్వము నుండే వారు (అ) వ్యతిరేకతకు గురిఅవుచుండిరి. ముస్లిములే కాక ముస్లిమేతరులు కూడ తమ శక్తిమేర వారిని వ్యతిరేకించుటకు చాలా వరకు ప్రయత్నించిరి. నేటికి ప్రయత్నిస్తున్నారు. నేడు ముస్లింలు ఉత్సాహాంను ప్రదర్శిస్తూ వ్యతిరేకిస్తున్నను వారి (అ) జమాఅత్‌ను అల్లాహ్ తఆలా క్రమ క్రమముగా పెంచుచూనే యున్నాడు. నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని 209 దేశములలో జమాఅత్ స్థిరపడినది.

ముస్లిం దేశములలో చెలరేగిన అశాంతి, ఒక దేశము మరో దేశముతో ఏర్పర్చుకుంటున సంబంధముల స్థితులను వివేకులు ఆలోచించినచో, ఈ పరిస్థితులలో అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు ముహమ్మదీయ సమాజ సంస్కరణ కొరకు పంపవలసిన మరియు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన నిజమైన దాసుని రాక గురించి భవిష్యవాణి చేసిన వ్యక్తిని అన్వేషించువలెననే కోరిక వారికి కలుగవలెను. మసీహ్ మౌవూద్ ఆగమనము గురించి అల్లాహ్ తఆలా, ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన సంకేతములు కూడ బహిర్గతమైనవి. నేడు కూడ బహిర్గత మగుచున్నవి.

ముస్లింల పరిస్థితులే నేడు ఒక సంఘ సంస్కర్త రాక కోసం ఎదురు చుస్తున్నాయనే విషయం కూడ వారికి తెలుసును. స్వయముగా వారి అభిప్రాయాలు పత్రికలలో ప్రచురించ బడుతున్నాయి. ముస్లిం సమాజమును రక్షించడానికి ఎవరైనా రావలెనని వారి ఉపన్యాసములలో కూడ ఈ విషయమును ప్రస్తావించెదరు, కాని మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని కాక మరొకరు రావలెనని ఆశించుచున్నారు.

కొందరు ఫలానా విషయములో ప్రయోజనం చేకూర్చినచో, లేదా ఫలానా నా పని జరిగినచో నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించెదనని అంటూ ఉంటారు. కాని వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించి అటు దేవునిపై గాని, ఇటు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై గాని ఏదో ఉపకారం చేసిన వారైపోరు. కేవలం తమ ఇహ, పర లోకమును చక్కదిద్దు కోవలసి యుండును. అందుకోసమే అల్లాహ్ తాలా యొక్క సందేశమును ఆలకించవలెను, గ్రహించవలెను, ఆ సందేశమును తప్పక స్వీకరించవలెను.

అల్లాహ్ తాలా కూడ చాలా చిత్ర విత్రముగా తన మార్గదర్శనపు మార్గాలను చూపుతాడు. మొత్తానికి ఇలాంటి ఎన్నో సంఘటణలు గలవు. వాటిలో కొన్నింటిని నేను ప్రస్తావించాను కూడ. ఆఫ్రిలో ప్రచారం చేయడం సాధారణమైన విషయమేమి కాదు. చాలా కష్టముతో కూడిన పని, కాని అక్కడి వారు చాలా వరకు నిరాక్ష్యరాసులు, పేదవారు కావున అందుకే అక్కడ అధికముగా అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారని కొందరు ఆలోచిస్తుంటారు. కాని వారిది చాలా తప్పుడు ఆలోచన. ఆ నిరక్ష్యరాసులను కూడ ఈ మౌల్వీలు తమ రోజు వారి జీవితం గడుపుకొనుటకు చిత్ర విచిత్రమైన దురాచారాలకు బానిసలను చేసారు. పైగా వారి ఉలమాలను అనుసరించు వారు వారి నుండి విడిపోవాలని ఎన్నడు ఆశించరు. వారి వలనే జమాఅత్ తీవ్ర వ్యతిరేకతను ఎదురుకొనుచున్నది. ఆఫ్రికాలో ఏ విధముగా, ఏ స్థాయిలో జమాఅత్ వ్యతిరేకతను ఎదురుకొనుచున్నదో ఆ విషయములను గూర్చి నేను ముందుగానే ప్రస్తావించాను. మొత్తానికి అక్కడ కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించడం సాధారణమైన విషయం కాదు. అయినా కూడ అల్లాహ్ తాలా మన ముబల్లిఘ్‌లకు, ముఅల్లిములకు అక్కడి ప్రజలకు ఏ విధముగా సందేశం అందించవలెను విషయంలో మార్గదర్శనం చేయుచున్నాడు.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 07 ఏప్రిల్ 2017 (07 షహాదత్ 1396 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ۔

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా అధికారికంగా జమాఅత్‌ను స్థాపించక ముందు నుండి మరియు బైఅత్ పరంపర ప్రారంభించడానికి పూర్వము నుండే వారు (అ) వ్యతిరేకతకు గురిఅవుచుండిరి. ముస్లిములే కాక ముస్లిమేతరులు కూడ తమ శక్తిమేర వారిని వ్యతిరేకించుటకు చాలా వరకు ప్రయత్నించిరి. నేటికి ప్రయత్నిస్తున్నారు. నేడు ముస్లింలు ఉత్సాహాంను ప్రదర్శిస్తూ వ్యతిరేకిస్తున్నను వారి (అ) జమాఅత్‌ను అల్లాహ్ తఆలా క్రమ క్రమముగా పెంచుచూనే యున్నాడు. నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని 209 దేశములలో జమాఅత్ స్థిరపడినది. నేను ముందుగా తెల్పినట్లు ప్రత్యేకంగా ముస్లిం దేశాలలో, మరియు ఇతర దేశాలలో జమాఅత్ వైపు ప్రజలు ఆసక్తిని కనబర్చినచో అక్కడ ప్రణాళిక బద్ధంగా జమాఅత్‌కు వ్యతిరేకత మొదలగుచున్నది. ఉలమాల ప్రభావమునకు కొందరు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, న్యాయస్థానములోని న్యాయమూర్తులు కూడ గురి అవుచూ ఈ వ్యతిరేకతలో భాగస్వాములగుచున్నారు.

నేడు అల్‌జజీరా ప్రాంతపు అహ్మదీయులను హింసకు గురి చేయుచున్నారని నేను గత జుమా ప్రసంగాలలో కూడ తెల్పినాను. హ్జ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం తన మసీహ్ మౌవూద్ ప్రకటనలో అసత్యుడు, అతడు మసీహ్ మౌవూద్ కాదు, నవూజుబిల్లాహ్ ఇస్లాం వ్యతిరేక శక్తుల ఏజంట్ అని, ఇస్లాం వ్యతిరేక శక్తుల సహాయము, పశ్చిమ దేశాల, ప్రత్యేకంగా ఆంగ్లేయుల అండదండలు అతనికి గలవు, వారి ద్వారనే అతడు నిలబెట్టబడ్డాడని మీరు అంగీకరించినచో మిమ్ము వదిలి వేయుదుము, లేనిచో కారాగారము, జరిమానాకు సిద్ధమగుమని ప్రభుత్వ అధికారులు హెచ్చరిస్తున్నారు. కఠిన తీర్పులతో విశ్వాసంపై స్థిరముగా యున్న వారిని కారాగారములలో వేయుచున్నారు. భారీ నగదు జరిమానాలు విధిస్తున్నారు. వాటిని చెల్లించే స్థోమత ఆ పేద ప్రజలకు లేదు. ఎందుకనగా వారందరు రోజువారి కూలీలు. కావున వారికి స్థిరత్వం కలగాలని, వారిని హింస నుండి రక్షించాలని ఆయా అమాయకులు, పీడితులను మనము మన దుఆలలో గుర్తుంచుకోవలెను.

అదే విధముగా పాకిస్తాన్ అహ్మదీయులను కూడ తమ దుఆలలో గుర్తుంచుకొనుము. అక్కడ కూడ ప్రత్యేకంగా పంజాబ్‌లో ప్రణాళికబద్ధంగా దౌర్జన్యమునకు పాల్పడుచున్నారు. ముస్లిం దేశములలో చెలరేగిన అశాంతి, ఒక దేశము మరో దేశముతో ఏర్పర్చుకుంటున సంబంధముల స్థితులను వివేకులు

ఆలోచించినచో, ఈ పరిస్థితులలో అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు ముహమ్మదీయ సమాజ సంస్కరణ కొరకు పంపవలసిన మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన నిజమైన దాసుని రాక గురించి భవిష్యవాణి చేసిన వ్యక్తిని అన్వేషించువలెననే కోరిక వారికి కలుగవలెను. మసీహ్ మౌవూద్ ఆగమనము గురించి అల్లాహ్ తఆలా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన సంకేతములు కూడ బహిర్గతమైనవి. నేడు కూడ బహిర్గత మగుచున్నవి. ముస్లిముల ఔనత్యమును మరల చాటిచెప్పుటకు ఇదొక్కటే ఉత్తమ మార్గము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

"అల్లాహ్ తాలా వాగ్దానములు సత్యమైనవని నిశ్చయముగా గుర్తుంచుకొనుము. అతడు తన వాగ్దానము మేరకు ప్రపంచములో ఒక భయపెట్టు వానిని పంపెను. కాని ప్రపంచీకులు అతనిని స్వీకరించలేదు. కాని అల్లాహ్ అతనిని తప్పక స్వీకరించును. అంతేగాకా ఎన్నో శక్తి వంతమైన నిదర్శనాల ద్వారా అతని సత్యతను బహిర్గతము చేయును." మరల ఇట్లనిరి: " మీకు నేను సత్యమునే తెల్పుచున్నాను, నేను అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు మసీహ్ మౌవూద్గా అవతరించాను. తలచినచో మీరు స్వీకరించుము లేదా తిరస్కరించుము. కాని మీ తిరస్కరణతో ఏమియును జరగదు. అల్లాహ్ తఆలా ఆశించునదే జరుగును."

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 206, ఎడిషన్ 1985)

మరల వారిట్లు తెల్పిరి: " అల్లాహ్ తాలా నన్ను అవతార పురుషుడు, మసీహ్ మౌవూద్ అనే నామకరణంతో ప్రపంచమునకు పంపినాడు. కావున నన్ను వ్యతిరేకించే వారు నన్ను కాదు, అల్లాహ్ తఆలాను వ్యతిరేకిస్తున్నారు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 189-190, ఎడిషన్ 1985)

కావున జమాఅత్కు వ్యతిరేకముగా కొనసాగుచున్న ఈ వ్యతిరేకత, అల్లాహ్ తాలా ప్రీతికి భిన్నముగా నడుచుకొను వారందరు అల్లాహ్ తాలాను వ్యతిరేకిస్తున్నారని అర్థం. ఇలాంటి వ్యతిరేకత జమాఅత్ను గతములో ఏమి చేయలేక పోయినది. ఇక ముందు కూడ ఏమియును చేయలేదు, ఇన్షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా సహాయము సదా హజ్రత్ మసీహ్ మౌవూద్కు గలదు. శత్రువు సదా విఫలము, అసఫలమైనట్లు మనము చూచితిమి. భవిష్యత్తులో కూడ ఇన్షాఅల్లాహ్ ఇలానే అగుచుండును. వీరు ఒక చోట వ్యతిరేకతను సృష్టించినచో అల్లాహ్ తాలా వందల చోట్ల ప్రచారమునకు మార్గములు తెరుచును. వీరు అల్ జజీరాలో జమాఅత్ను అంతమొందించుటకు ప్రయత్నించిరి. వార్త పత్రికలు, మీడియా వారు ఈ అంశంను చర్చించడం ప్రారంభించిరి. జమాఅత్కు వ్యతిరేకముగా కథనాలు ప్రచురించిరి. వాటిని వ్యాపింపజేసిరి. వార్త పత్రికల వారు కూడ జమాఅత్కు వ్యతిరేకముగా తమ శక్తినంత కూడగట్టుకొని కథనాలు ప్రచురించారు. కాని వారి ఈ చర్యలే జమాఅత్ ప్రచారానికి నూతన దారులను తెరుచాయి.

అల్ జజీరాలోని జమాఅత్ ప్రాచీన జమాఅత్ కాదు. కాని ఈ వ్యతిరేకత వల్లనే అల్లాహ్ తఆలా వారికి విశ్వాసములో గట్టిదనము ప్రసాదించుచున్నాడు. వారి కొరకు ప్రచార మార్గములు కూడ తెరుస్తున్నాడు. ఈ దేశాలలో ప్రచారము ఎలా కొనసాగునని మేము ఆందోళన చెందుతుంటిమని అక్కడి అహ్మదీయులు లేఖలు వ్రాశారు.. వారిలో ఈ ఉత్సాహం, తపన ఉండడం వలనే అల్లాహ్ తఆలా స్వయముగా ఈ వ్యతిరేకత ద్వారా కూడ ప్రచారమునకు తగిన మార్గములను సుమగం చేశాడు. దీవుల అహ్మదీయులు కొందరు ఇట్లు తెలిపారు. కొందరు ప్రతికూల ప్రభావమునకు లోనవుచున్నారు. వారిలో అధికముగా పేరు గాంచిన ఉలమాలను అనుసరించు వారే గలరు, కాని చాలా మంది జమాఅత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను తెలుసుకున్నారు. జమాఅత్కు వ్యతిరేకంగా జరుగుచున్నది తప్పుడు చర్యయే అని కూడ అర్థము చేసుకుంటున్నారు. స్వయముగా వారు ఈ విషయమును గూర్చి వివరములను సేకరిస్తున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి ఇలా తెల్పిరి: "వ్యతిరేకులు వ్యతిరేకతతో ప్రచురించిన కథనాలు, లిటరేచర్స్ మొ॥నవి మన పుస్తకాలను చదువాలనే కోరిక కలుగుటకు దోహదపడును, వారి ఆసక్తిని మన వైపు మరలించును."

( మల్ఫూజాత్ సంపుటి: 1, పుట 398, ఎడిషన్ 1985)

తమరి అవతరణకు ఇదే సరియైన సమయమని, మునుగుచున్న ఇస్లాం నావను రక్షించడానికి అల్లాహ్ తఆలా నిర్ణయము మేరకే తమరు వచ్చి యుండిరని వారు తెల్పిరి. మరల వారు ఇట్లు తెల్పుచూ: "సత్యమైన అవతారుని, సందేశహరుని, సమాజ సంస్కర్త యొక్క చిహ్నమేమనగా, వారు సమయానికి అనుకూలముగా, అవసరానికి తగినట్లుగా వస్తారు" ఇతరులను ఉద్దేశిస్తూ ఇట్లనిరి: " ప్రజలు ప్రమాణం చేసి చెప్పండి, ఇది ఆకాశంపై తయారు చేయవలసిన సమయం కాదా?".

( మల్ఫూజాత్ సంపుటి:1, పుట 397, ఎడిషన్ 1985)

అవును. అంతేగాకా ముస్లింల పరిస్థితులే నేడు ఒక సంఘ సంస్కర్త రాక కోసం ఎదురు చుస్తున్నాయనే విషయం కూడ వారికి తెలుసును. స్వయముగా వారి అభిప్రాయాలు పత్రికలలో ప్రచురించ బడుతున్నాయి. ముస్లిం సమాజమును రక్షించడానికి ఎవరైనా రావలెనని వారి ఉపన్యాసములలో కూడ ఈ విషయమును ప్రస్తావించెదరు, కాని మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని కాక మరొకరు రావలెనని ఆశించుచున్నారు.

ఈ పేరు గాంచిన ఉలమాలు అల్లాహ్ తఆలా తరపున అవతరించానని ప్రకటించుకునే వ్యక్తిని నమ్మకుండా నిరాకరించుచున్నారు, శత్రుత్వము నెరుపుచున్నారు. అన్ని చోట్ల వ్యతిరేకతను సృష్టిస్తున్నారు. ప్రత్యేకించి ముస్లిం దేశాలలో వ్యతిరేకతను అధికముగా సృష్టిస్తున్నారు. అయినా కూడ అల్లాహ్ తాలా ప్రపంచములో తన సందేశమును వ్యాపింపజేయాలని, స్వీకరింపజేయాలని కూడ నిశ్చయించుకున్నాడు. అతని మహిమ కూడ పని చేయుచున్నది. ఇంత వ్యతిరేకత ఎదురైనను ప్రతి సం॥ లక్షలాది మంది అహ్మదియ్యత్లో ప్రవేశిస్తున్నారు. అల్లాహ్ తఆలా సహాయ, సహకారములు అహ్మదియ్య జమాఅత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట గలదనుటకు ఇదియే సాక్ష్యము. తాము ఎలా అహ్మదీయులైనారో తెలుపుచు చాలా మంది ఉత్తరములు వ్రాస్తారు. సత్యస్వభావికులు స్వీకరించుటకు అల్లాహ్ తఆలా ఎలా ఏర్పాట్లు చేయుచున్నాడో ఆయా సంఘటనలను చదివినచో ఆశ్చర్యము కలుగును. కొన్ని సంఘటనలను నేనిక్కడ ప్రస్తావింతును.

నేను తెలుపుచున్న మొదటి సంఘటన కూడ అల్జజీరాకు సంబంధించినదే. అక్కడ ఇప్పుడు వ్యతిరేకత చాలా తీవ్రస్థాయికి చేరినది. వారిట్లు వ్రాశారు. అహ్మదియ్యత్ గురించి తెలియక ముందే ఒక రాత్రి నేనొక స్వప్నము చూచితిని. ఒక ఎత్తైన విశాలమైన పెద్ద గదిలో చాలా మందితో సహా నేను కూడ వరుసలో నిలబడియున్నాను. దాని ఒక వరుస చివరలో ఇద్దరు వ్యక్తులు యున్నారు, మా వరుసలో నిలబడ్డ ప్రతి వ్యక్తి ఎంతో ఉత్సాహముతో ఆ ఇద్దరి వ్యక్తులలో కుడి వైపు నిలబడ్డ వ్యక్తితో కరచాలనం చేసి ప్రాంగణపు ద్వారము వైపు పోవుచున్నాడు. అనగా ఈ పొడవైన వరుస కేవలం ఆ ఇద్దరి వ్యక్తులలో ఒకరితో కరచాలనం చేయడానికే ఏర్పాటు చేయబడెను. నేను చాలా దూరము నుండి చూస్తూ, ఇద్దరి వ్యక్తులలో కేవలం ఒకరితోనే ప్రజలు ఇంత ఉత్సాహముతో ఎందుకు కరచాలనం చేయుచున్నారని ఇద్దరితో ఎందుకు కరచాలనం చేయడం లేదు? అని అనుకున్నాను. సమీపానికి చేరుకోగానే నేను చూచినదేమనగా ఆ ఇద్దరిలో ఒకరు తెల్ల గడ్డము కలిగి యుండగా, అతని కుడి వైపు మరొకరు నల్ల గడ్డము, జుట్టు కలిగి మధ్య ఎత్తు, గోధుమ రంగు రూపంలో యున్నాడు. నా వంతు రాగానే నేను తెల్ల గడ్డము గల వ్యక్తి వైపు చేతులు చాపగా, వారు నల్ల గడ్డము, గోధుమ రంగు గల వ్యక్తి వైపు సంజ్ఞ చేసి వీరికి సలాం చేయుమని సూచించిరి. అందున వలన నేను కూడ ఎంతో ఉత్సాహముతో వారితో కరచాలనం చేశాను. వెంటనే నా హృదయము అతని ప్రేమలో లీనమైపోయినది. నన్ను చూసి వారు చిరునవ్వు నవ్విరి. వారి నవ్వులో ఎంత మాంత్రికము యుండెననగా వారి నవ్వును నేనింత వరకు మరచిపోలేక పోయాను. అహ్మదియ్యత్ గురించి తెలియగానే నేను ఎమ్.టి.ఏ.చూడడం మొదలు పెట్టాను. ఆయా ఆరంభ రోజులలోనే ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రము చూపబడెను. కొంత సమయము తరువాత నా (హుజూర్ ఖలీఫా ఖామిస్) చిత్రము వచ్చినది. వారిద్దరిని చూచి నాకు నా స్వప్నము గుర్తుకు వచ్చెను. స్వప్నములో చూపబడిన తెల్ల గడ్డము గల వ్యక్తిని నేను (హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా) కాగా నల్ల గడ్డము వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. వారిని కలవాలని నేను సంజ్ఞ చేయుచుంటిని. వారింకా ఇట్లు తెలిపిరి. అనంతరం ఇంటర్నెట్ ద్వారా అహ్మదీయులతో సంప్రదింపులు ఏర్పడినవి. వివిధ ప్రశ్నలు చేసిన తరువాత సంతృప్తి కలుగగా బైఅత్ చేశాను.

మరొక వ్యక్తి సంఘటనను చూచి అల్లాహ్ తఆలా వారిని ఘెరావ్ చేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్లో చేర్పించెనని అనిపించుచున్నది. వారి ఏదో ఒక పుణ్యము అల్లాహ్ తఆలాకు నచ్చి ఉండవచ్చును. వీరి నామము అబ్దుల్ హాది. ఈజిప్టుకు చెందినవారు. ఎమ్.టి.ఏ. అల్ అరబియ్యా ద్వారా అహ్మదియ్యత్ పరిచయమైనది. ఆ కార్యక్రమము వారికి ఎంతగానో నచ్చినది. కాని అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల ప్రవక్తృత్వము, దైవవాణి పొందు విషయము అర్థము కాకుండెను. నేను అల్హవారిల్ ముబాషిర్ కార్యక్రమానికి ఫోన్ చేయుటకు చాలాసార్లు ప్రయత్నించాను. కాని ప్రతిసారి విఫలమైనాను. సంప్రదింపులు జరుగలేదు. ఒక్క ప్రశ్నకు సమాధానము వెతుకుచుంటిని. ఇతర ప్రవక్తల వలె జమాఅత్ స్థాపకులు

కూడ అమయాకులేనా?, వారికి దైవవాణి అందుచుండెనా?, అనేదే నా ప్రశ్న. దీనికి అవునని నాకు సమాధానము లభించినచో నేను అదే రోజు ఈ చానల్‌ను నా పట్టిక నుండి తొలగించేవాడిని. ఎందుకనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత దైవవాణి అంతమైనది, కావున దైవవాణని విశ్వసించేవాడు అసత్యుడని నేను నమ్మేవాడిని. కాని అల్లాహ్ తఆలా నిర్ణయము మేరకు నేనెప్పుడు ఫోన్ చేసినా విఫలమైనాను. ఫలితముగా నేను ఎమ్.టి.ఏ. చూస్తుండే వాడిని. క్రమేణ ఇతర విషయములన్నిటితో పాటు ఖత్మె నబువ్వత్ విషయము కూడ నాకు అర్థమైనది. తుదకు ఇమాముజ్జమాన్ మసీహ్ మౌవూద్ బైఅత్ గాక నాకు మరో మార్గము కనిపించలేదు. అందుకే బైఅత్ పత్రము పూరించి నేను పంపాను. బైఅత్ చేసిన తరువాత ఈ సందేశము ఇతరులకు కూడ అందించాలని నేను ఆశించితిని. ఇందుకు నేను నా సమీప మిత్రున్ని ఎన్నుకున్నాను. నా మాట వినునని అతని గురించి నాకు చాలా నమ్మకముండెను. నేనతనికి అహ్మదియ్యత్ సందేశము అందించాను. కాని ఊహించిన దానికి భిన్నముగా అతడు తీవ్ర ఆగ్రహానికి గురై, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవమానించడం మొదలు పెట్టెను. విధి లేక నేను అతన్ని విడిచి దుఃఖముతో ఆందోళన కలిగిన మనసుతో ఇంటికి చేరుకున్నాను. అలవాటు ప్రకారము నేను ఎమ్.టి.ఏ. ఆన్ చేశాను. అప్పుడు ఎమ్.టి.ఏ. ప్రసారాలలో భాగంగా ఆలె ఇమ్రాన్ ఈ సూక్తి పఠించబడుచుండెను. فَإِنۡ كَذَّبُوكَ فَقَدۡ كُذِّبَ رُسُلٌ مِّن قَبۡلِكَ جَآءُو بِٱلۡبَيِّنَٰتِ وَٱلزُّبُرِ وَٱلۡكِتَٰبِ ٱلۡمُنِيرِ అనగా వారు నిన్ను తిరస్కరించినచో ఇంతకు ముందు కూడ స్పష్టమైన సంకేతములు, దైవ చిహ్నాములు, కాంతివంతమైన గ్రంధము తెచ్చిన ప్రవక్తలను కూడ వారు తిరస్కరించారు. ఈ సూక్తి నా హృదయ స్థితిని శాంతింపజేసెను. ఇది అనుకోకుండా జరిగిన విషయము కాదని నాకు నమ్మకమైనది. ప్రవక్తలకు తిరస్కరణ, అవమానము జరిగినదని ఇది నాకు అల్లాహ్ తఆలా తరపున ఒక సందేశమని గ్రహించాను. కనుక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలా జరుగుట క్రొత్త విషయమేమి కాదని గ్రహించాను. కాని ప్రజలు ప్రవక్తలను వ్యతిరేకించిన కూడ అల్లాహ్ తాలా సహాయ సహకారములతో వారు ప్రపంచముపై విజయము సాధించుట ప్రాపంచీకులకు దేవుని స్వభావమునకు మరియు అతని ప్రవక్తల సత్య నిదర్శనమునకు ఒక సాక్ష్యము. ఈ విషయమును నేను ఆలోచిస్తూండగానే నా మొదటి స్థితి నా నుండి దూరమయ్యేను. అల్లాహ్ తాలా యొక్క ఈ అనుగ్రహమును వీక్షించగా నా హృదయంలో కృతజ్ఞత ప్రారంభమయ్యేను. ఇలా చివరికి అతడు తన యుగపురుషున్ని విశ్వసించు భాగ్యమును నాకు అనుగ్రహించెను. వారిని తిరస్కరించు వారిలో నుండి నన్ను దూరం చేసెను.

ఒక సత్య స్వభావము గల వ్యక్తిని అల్లాహ్ తాలా ఏ విధముగా కాపాడినాడో చూడండి. కాని రెండవ వ్యక్తిది ఆ పరిస్థితి కాదు. అతనిని అల్లాహ్ తాలా అనుగ్రహించలేదు. అతనిపై మంచి ప్రభావం చూపకపోవడమే గాకా అతని దురదృష్టం అతనితో దుర్భాషలాడించినది. కాని అందుకు భిన్నముగా బైఅత్ చేసిన వ్యక్తికి అల్లాహ్ తాలా వెను వెంటనే సంతృప్తిని చేకూర్చెను. కేవలం సంతృప్తిని చేకూర్చడమే గాకుండా అతనికి కల్గిన బాధను కూడ దూరం చేసినాడు.

మరొక మహిళ సంఘటన ఇట్లు గలదు. తమ సత్య స్వభావము వలన అల్లాహ్ తాలా వారికి బైఅత్ చేయు అనుగ్రహమును అందించెను. నేడు ముస్లింల వలన ఏర్పడిన భయాందోళనలు, హింసాత్మక చర్యల కారణంగా ముందుగా వీరు మనలను కూడ అనుమాన స్ఫదముగానే చూసేవారు. అయినా కూడ అల్లాహ్ తాలా వారిని అనుగ్రహించెను. వారు ఆఫ్రీకా నివాసురాలు. జోగినీకి సమీపములో పెద్ద నగరము బోకెలో అను ఒక గ్రామములో యుంటారు. వారిట్లు తెలిపారు. ఒక రోజు మా వద్దకు అహ్మదియ్య జమాఅత్ ఒక ముఅల్లిమ్ వచ్చి జమాఅత్ ప్రచారము చేయసాగిరి. జల్సా సలానాలో చేరాలని ఆహ్వానించారు. ఆ రోజులలో అచట జల్సా జరుగుచుండెను. సందేశము బాహ్య రూపంలో చాలా మంచిగా యున్నందున, జల్సా సాలానాలో పాల్గొనుటకు నేను మొదట సిద్ధమైనాను. వాహనంలో పెట్రోల్ కూడ పోయించుకొని అన్ని రకాలుగా ఏర్పాట్లను సిద్ధము చేసుకున్నాను. వీరు సిరి సంపధలు గల కుటుంభానికి చెందిన వారే అయినను గ్రామములో ఉండేవారు. ఆ రోజులలో కొనసాగుచున్న ఉగ్ర కార్యకలపాల వలన వీరు కూడ ముస్లిం సంస్థకు చెందిన వారే కదా?, ఉగ్రవాద సంస్థలలో ఈ జమాఅత్ కూడ యుండునని నేను భావించాను. అక్కడికి చేరుకున్న తరువాత ఏమి జరుగుతుందోననే ఆంధోళన వలన నేను జల్సాలో పాల్గొను సంకల్పమును విడిచిపెట్టాను. కాని ఒకవేళ వీరు సత్యవంతులే అయినచో వీరు మరల మా గ్రామమునకు మరొకసారి తప్పక రావలెనని మనసులో దుఆ చేయుచుంటిని. అనుకోకుండ ఒక రోజు జమాఅత్ ప్రచార బృంధము వారి గ్రామమునకు వెళ్ళినది. అప్పుడు ఆ మహిళ వారిని చూడగానే అల్లాహ్ తఆలా కృపానుసారము మీ ప్రచార బృందము మా గ్రామమునకు వచ్చినదని ఆ మహిళ చాలా ఆనందించినది. అల్లాహ్ తఆలా నా ప్రార్థనను వినెనని కన్నీరు పెట్టుకొనిరి. ఇలా వారి కుటుంబమంతయు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరెను.

కొందరిపై అల్లాహ్ అనుగ్రహము ఉంటుంది. ఫలితముగా వారి ఆర్థిక లావాదేవీలు హెచ్చుకావడంతో వారి విశ్వాసంలో పటిష్టత మరియు అల్లాహ్ తాలా తన దూతను స్వీకరించు భాగ్యము కూడ వారికి చేకూర్చును. ఇందుకోసం ఎలాంటి నిబంధన ఉండదు. కొందరు ఇలా వ్రాస్తుటారు: ఫలాన వ్యక్తి ఫలానా విషయములో ప్రయోజనం చేకూర్చినచో, లేదా ఫలానా నా పని జరిగినచో నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించెదనని అంటూ ఉంటారు. కాని వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించి అటు దేవునిపై గాని, ఇటు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై గాని ఏదో ఉపకారం చేసిన వారైపోరు. కేవలం తమ ఇహ, పర లోకమును చక్కదిద్దు కోవలసి యుండును. అందుకోసమే అల్లాహ్ తాలా యొక్క సందేశమును ఆలకించవలెను, గ్రహించవలెను, ఆ సందేశమును తప్పక స్వీకరించవలెను. మొత్తానికి ఇలాంటి ఒక సంఘటణ ఇక్కడ నేను ప్రస్తావిస్తున్నాను. అల్లాహ్ తాలా ఒక్కొక్క సారి తన అనుగ్రహమును ఎవరిపైనైన కురింపించ దలచునో వారి నిబంధనను కూడ పూర్తి చేయును. వారి కోరిక మేరకు దానిని చేసి చూపును.

గేంబియా అమీర్ గారిట్లు వ్రాసిరి. నయాబేని జిల్లాలోని ఒక గ్రామములో ఒక మహిళ సున్నూ గారు జమాఅత్‌నకు వ్యతిరేకంగా యుండేవారు. వారి ముందు ఎప్పుడు జమాఅత్‌ను గూర్చి ప్రస్తావించిన వారు చాలా కోపోద్రిక్తులకు గురి అవుచూ, జమాఅత్‌ను ఎంతో కఠినముగా దూషించేవారు. పైగా అహ్మదీయులు అవిశ్వాసులని, అహ్మదీయులు స్వయముగా నరకమునకు వెళ్ళడమే గాకా, వారితో సంప్రదింపులు కొనసాగించు వారిని కూడ నరకంనకు తీసుక వెళ్ళెదరని ప్రచారం చేసేవారు. వారు వ్యవసాయము చేసేవారు. కాని గత రెండు సం॥ల నుండి వారి పంట నాశనమైపోతుండెను. కొన్ని సార్లు పంటకు పురుగు పట్టి పంటను నాశనం చేసేది, మరి కొన్ని సార్లు అడవి జంతువులు వారి పొలాలోకి ప్రవేశించి వారి పంటలను నాశనం చేసేవి. మొత్తానికి ఎందుకు ఇలా జరుగుతుందో ఆ మహిళకు అర్థమయ్యేది కాదు. మన ఒక అహ్మదీ సోదరి వారితో ఇట్లనిరి. నీవు జమాఅత్‌ను వ్యతిరేకించుచున్నప్పటి నుండి నీ పంటలు నష్టపోతున్నవి. అందుకే నీవు జమాఅత్‌ను వ్యతిరేకించడం విడిచిపెట్టి జమాఅత్‌లో చేరుము. అప్పుడు అల్లాహ్ తఆలా కరుణించును. అందుకు సరే పరీక్షించి చూస్తానని వ్యతిరేకురాలు అనెను. జమాఅత్‌లో చేరిన తరువాత పంట మంచిగా పండడం వలన వారు తమ కుటుంబములోని 8 మందితో కలిసి జమాఅత్‌లో చేరిరి. జమాఅత్‌లో చేరిన తరువాత అల్లాహ్ తఆలా చాలా కరుణించెను. ఫలితముగా వారి పంటలు అధిక దిగుబడినివ్వడం మొదలు పెట్టెను. అంతేగాకా చాలా సంవత్సరముల క్రితం తప్పిపోయిన వారి కుమారుడు కూడ తిరిగి వారి ఇంటికి చేరుకొనెను. నేడు ఆ మహిళ మీరు జమాఅత్ అహ్మదియ్యలో చేరండి, మీ మోక్షమునకు ఇదియే మార్గమని ప్రచారం నిర్వహిస్తున్నది.

బెనిన్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి: ఈ సంవత్సరము వర్షాకాలంలో బాసీలా పట్టణంలో అధిక మోతాదులో కురిసిన వర్షపు తూఫాన్ వలన జమాఅత్ మిషన్ హౌజ్ యొక్క గోడ కూలినది. రాత్రియంతయు వర్షం కురుస్తూనే ఉంది. రెండవ వైపు గల గోడ కూడ కూలిపోయే ప్రమాదం కనిపిస్తుండెను. మిషన్ హౌజ్ గోడలు కూలిపోవడం వలన జమాఅత్‌కు నష్టము వాటిల్లునని ఆందోళన కల్గుచుండెను.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

అందుకే ఓ అల్లాహ్ ! నీవు ఈ నష్టమును బైఅత్ పరంపర ద్వారా పూర్తి చేయుచూ, జమాఅత్ అభివృద్ధికి చేయుతను నివ్వమని నేను దుఆ చేయడం ప్రారంభించితిని. మరల వారిట్లనిరి: నా దుఆ పూర్తి కావడంతోనే ఫోన్ మ్రోగడం ప్రారంభించెను. రాత్రి 12 గంటలవుచున్నది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం విపరీతముగా కురువసాగెను. నేను ఫోన్ ఎత్తగా, ముహమ్మద్ అనే వ్యక్తి నాతో మాట్లాడ సాగెను. వారు గోచా అనే ఒక గ్రామము నుండి ఫోన్ చేయుచుండిరి. గోచా గ్రామ ప్రజలు బైఅత్ చేయుటకు సిద్ధముగా యున్నారని వారు తెల్పసాగిరి. ఆ గ్రామము మన మిషన్ హౌజ్ నుండి 110 కిలో మీటర్ల దూరంలో గలదు. మొత్తానికి మేము వారి గ్రామమునకు మరుసటి రోజు చేరుకోగా అక్కడ 198 మంది బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. అక్కడ తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడినా కూడ వారు అన్నింటిని ఎదురిస్తూ తమ విశ్వాసమును కాపాడుకోసాగిరి.

జర్మని ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి: ఒక సీరియా కుటుంబీకులతో వారు గత సంవత్సరం పాటుగా సంప్రదింపులు జరుపుచుండిరి. వారు గత సంవత్సరము జర్మనీ వార్షిక జల్సాలో కూడ పాల్గొనిరి. జల్సా వాతవరణం చూసి చాలా వరకు ప్రభావితులైనారు. కాని వారు బైఅత్ చేయకుంటిరి. ఆ సీరియా కుటుంబీకులు స్వయముగా ఇట్లనసాగిరి: మేము ఇటలి నుండి జర్మనికి వలస వచ్చాము. మేము రావడానికి గల కారణాలు చాలా బలహీనముగా ఉన్నాయని అందుకే తిరిగి ఇటలీకి వెళ్ళవలసి వస్తుందని మా న్యాయవాది మాకు తెలుపెను. కావున జల్సా తరువాత మాకు న్యాయస్థానము నుండి గాని లేక ప్రభుత్వం నుండి కాని నోటిస్ అందునని మేము భావించ సాగితిమి. కాని మేము ఇంటికి చేరుకోని చూడగా ఒక నోటిస్ వచ్చియున్నది. ఆ నోటిస్‌లో మీరు ఇటలీ నుండి జర్మని వచ్చారు ఈ విషయము మాకు కూడ తెలుసును అని వ్రాసి యున్నది. అంతేగాకా న్యాయమూర్తిగారు ఒక స్వయముగా మరోక విషయమును అ లేఖలో ఇట్లు పొందుపర్చిరి. మీ ఇటలీ నుండి వచ్చినను మీరు సిరియా వాసులైనందున మీరు జర్మనీ నుండి మరోక దేశమునకు వెళ్ళవలసిన అవసరం లేదని వ్రాసి యున్నది. మాకు ఈ విషయం ఒక అద్భుతం లాంటిది. జల్సాలో పాల్గొన్నడం వలన కల్గిన శుభపరిణామ మిదని వెంటనే మాకు ఒక ఆలోచన కల్గెను. మనము జల్సాలో పాల్గొనడం వలన అల్లాహ్ తాలా మనకు ఈ అద్భుతంను చూపినాడని నేను నా శ్రీమతికి తెల్పగా, ఒకవేళ ఇది జమాఅత్ వలన కల్గిన ప్రయోజనమైనచో వెంటనే బైఅత్ చేసి జమాఅత్‌లో చేరవలెననే ఆలోచన వారిలో కల్గెను. ఫలితముగా వారు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి.

అల్లాహ్ తాలా కూడ చాలా చిత్ర విత్రముగా తన మార్గదర్శనపు మార్గాలను చూపుతాడు. మొత్తానికి ఇలాంటి ఎన్నో సంఘటణలు గలవు. వాటిలో కొన్నింటిని నేను ప్రస్తావించాను కూడ. ఆఫ్రిలో ప్రచారం చేయడం సాధారణమైన విషయమేమి కాదు. చాలా కష్టముతో కూడిన పని, కాని అక్కడి వారు చాలా వరకు నిరాక్ష్యరాసులు, పేదవారు కావున అందుకే అక్కడ అధికముగా అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారని కొందరు ఆలోచిస్తుంటారు. కాని వారిది చాలా తప్పుడు ఆలోచన. ఆ నిరక్ష్యరాసులను కూడ ఈ మౌల్వీలు తమ రోజు వారి జీవితం గడుపుకొనుటకు చిత్ర విచిత్రమైన దురాచారాలకు బానిసలను చేసారు. పైగా వారి ఉలమాలను అనుసరించు వారు వారి నుండి విడిపోవాలని ఎన్నడు ఆశించరు. వారి వలనే జమాఅత్ తీవ్ర వ్యతిరేకతను ఎదురుకొనుచున్నది. ఆఫ్రికాలో ఏ విధముగా, ఏ స్థాయిలో జమాఅత్ వ్యతిరేకతను ఎదురుకొనుచున్నదో ఆ విషయములను గూర్చి నేను ముందుగానే ప్రస్తావించాను. మొత్తానికి అక్కడ కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించడం సాధారణమైన విషయం కాదు. అయినా కూడ అల్లాహ్ తాలా మన ముబల్లిఘ్‌లకు, ముఅల్లిములకు అక్కడి ప్రజలకు ఏ విధముగా సందేశం అందించవలెనను విషయంలో మార్గదర్శనం చేయుచున్నాడు.

అయివరీ కోస్ట్ ముబల్లిఘ్ గారు ఒక సంఘటణను గూర్చి ఇలా తెల్పిరి: సేన్ పెడ్రో రీజియన్‌కు చెందిన ఒక స్థానిక ముఅల్లిమ్ సమీపంలో గల గ్రామములో ప్రచారం చేయుటకు వెళ్లెను. ఫలితముగా ఆ గ్రామానికి చెందిన మస్జిద్ ఇమాంతో పాటు 15 మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఆ తరువాత జమాఅత్ సభ్యులతో సత్సంబంధాలు ఏర్పర్చుకొనుటకు అక్కడి వార్షిక సభలలో కూడ వారు పాల్గొనిరి. జల్సాలో పాల్గొనడం వారికి చాలా ఆనందమును కల్గించినది. ఫలితముగా వారు మస్జిద్ కోసం కొంత భూమిని కూడ కేటాయించిరి. కాని వీరందరు గతంలో పట్టణానికి చెందిన ఒక పెద్ద ఇమాంను అనుసరించే వారు. గ్రామములో వారికి నమాజ్ చేయుటకు మస్జిద్ ఉన్నా కూడ వారు అందులో జుమా నమాజ్ సల్పేవారు కాదు. అందుకు గల కారణంను అడిగి తెలుసుకోగా, ఎప్పటి వరకైతే పట్టణానికి చెందిన పెద్ద ఇమాంను ఆహ్వానించి వారి కోసం ఆవును లేదా మేకను కోసం విందు ఏర్పాటు చేయరో అప్పటి వరకు ఆ గ్రామములో జుమా నమాజ్ కాదు అనేది వారి సాంప్రదాయంలో ఒకటి. ఇలాంటి చిత్ర విత్రిమైన దురాచారాలను వారు అక్కడ పాటింప జేసేవారు. పెద్ద ఇమాం గారికి సమయం దొరికినప్పుడు మాత్రమే అనగా, నలువైపుల నుండి విందు ముగిసిన తరువాత ఎక్కడ విందు లేని సమయంలో గ్రామాలకు విచ్చేసి, విందు ఆరగించి జుమా నమాజ్ చేయించేవారు. ఒక విశ్వాసిపైన జుమా సల్పడం విధి గావించ బడినప్పటికి కేవలం విందు కోసం వారిని జుమా నుండి దూరం చేసేవారు. హదీస్‌లో “మూడు జుమాలు క్రమముగా వదిలి పెట్టిన వారి హృదయంపై ఒక మరక అంటుకొనును” నని పేర్కొనడం జరిగినది.

(సునన్ ఇబ్నే మాజా, కితాబు అకామతిస్సలాత్ బాబ మన్ తరకల్ జుమఅతి మిన్ ఘైరి ఉజ్రిన్ హదీస్ 1125)

మొత్తానికి వారి మౌల్వీల ధర్మ శాస్త్రము ఒకటి వేరుగా ఉన్నది. ఆ గ్రామానికి చెందిన మస్జిద్ ఇమాం గారికి జుమా సల్పుటకు పెద్ద మౌల్వీకి విందు ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమి లేదని తెలుపగా, వారు తమ గ్రామస్థులకు ఈ విషయంను నచ్చజెప్పుటకు ప్రయత్నించిరి. కాని ఆ గ్రామములో గల అహ్మదీయేతరులు ఈ విషయంను అర్థం చేసుకోకపోగా, జమాఅత్‌ను వ్యతిరేకించడం ప్రారంభించిరి. అంతేగాకా అక్కడి మస్జిద్ ఇమాంను జుమా నమాజ్ చేయనీయకుండా అడ్డుకొనిరి. అందువలన ఆ మస్జిద్ ఇమాం గారు ఈ గ్రామములోనే మరోక చోట ఒక గుడిసెను వేసి జుమా నమాజ్ సల్పడం ప్రారంభించిరి. కాని ఆ గ్రామ అల్లరి మూకలు ఆ గుడిసెను కూడ కూలగొట్టిరి. ఈ విషయమును చర్చించుటకు నేను లోకల్ మౌల్వీ గారిని మరియు గ్రామములో గల కొందరు అహ్మదీయ సభ్యులను తీసుకొని గ్రామ సర్పంచు వద్దకు చేరుకొని జరిగినదంతయు వారికి వినిపించితిని. అందుకు ఆ గ్రామ సర్పంచు గారు ఒకవేళ వారు మిమ్ము ఆ మస్జిద్‌లో నమాజ్ చేసుకోనుటకు అనుమతి ఇవ్వనిచో మీరు మరొక చోట నమాజ్ చేయండి. గ్రామస్థులు తమకు ఇష్టం వచ్చిన చోట నమాజ్ సల్పుదురని సూచించెను. మొత్తానికి వారిట్లు వ్రాసిరి: అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదియ్య వలన నేడు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

వారి గ్రామములో జుమా నమాజ్ సల్పడం జరుగుతుంది. వ్యతిరేకత ఎదురైనప్పటికి వారు తమ విశ్వాసాన్ని పటిష్ట పర్చుకొనుచూ స్థిరముగానే యున్నారు.

స్వప్నముల ద్వారా కూడ అనేకులకు అల్లాహ్ తాలా మార్గదర్శనం చూపుతున్నాడు. ప్రపంచములో అనేక చోట్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. భారతదేశములోని కేరళ రాష్ట్రానికి చెందిన కెన్నూరు ముబల్లిఘ్ ఇంచార్జ్ అహ్మదియ్యత్‌ను స్వీకరించిన ఒక వ్యక్తిని గూర్చి ఇలా వ్రాసిరి: బైఅత్ చేయుటకు ముందు ఆ వ్యక్తికి ఎంతో చింతన ఉండేది. అతని చింతనను దూరము చేయుటకు ఒకరు అధికముగా దురూద్ సల్పుమని సూచనలిచ్చిరి. ఫలితముగా ఆవ్యక్తి అధికముగా దురూద్ పఠించడం ప్రారంభించెను. ఒకరోజు అతడు స్వప్నములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని మరియు ఒక ఖాళీ సమాధిని చూసెను. అక్కడి ఒక వ్యక్తి వచ్చి త్వరలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుసుకునే అవకాశం నీకు లభించునని తెల్పెను. ఈ స్వప్నమును ఆ వ్యక్తి ఒక అహ్మదీయేతర ముస్లిం పండితునికి వినిపించగా ఇదొక శుభప్రదమైన స్వప్నమని, నీవు ఒక ఉన్నత స్థాయిని చేరుకుందువని తెల్పిరి. ఆ స్వప్నము వచ్చిన కొన్ని రోజుల తరువాత ఒక ప్రయాణంలో ఆ వ్యక్తి పరిచయం ఒక అహ్మదియ్య ముస్లింతో ఏర్పడినది. ఆ వ్యక్తితో అహ్మదియ్య మిత్రుడు మీ పట్టణములో ఉన్న మస్జిద్ నూర్ కు తప్ప కుండా వెళ్ళుమని సలహా ఇచ్చిరి. అతని సలహా మేరకు ఆ వ్యక్తి ఒక రోజు మన మస్జిద్‌కు వచ్చి, జుమా నమాజ్ సల్పెను. అక్కడ వారికి జమాఅత్‌తో పరిచయం ఏర్పడినది. క్రమం తప్పకుండా ఆ వ్యక్తి జమాఅత్ పుస్తకాలను చదవడం ప్రారంభించిరి. ఆ తరువాత ఒకరోజు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరెను. అప్పుడు ఆ వ్యక్తి తాను చూసిన స్వప్నమునకు భావంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుసుకోవడం అనగా జమాఅత్ అహ్మదియ్యలో చేరడమని భావించెను.

మరల బేనీన్ ముబల్లిఘ్ ఇట్లు తెల్పిరి: మన ముఅల్లిమ్ గారు హ్మదీ జిబ్రీల్ గారు ఒక ప్రాంతపు రేడియో స్టేషన్‌లో జమాఅత్ ప్రచారం చేసేవారు. ఒకరోజు వారు ప్రచార కార్యక్రమము నిర్వహిస్తుండగా ఒక మహిళ ఫోన్ చేసి మసీహ్ గారి రెండవ అవతరణ కూడ జరిగినదా?, ఆ విషయం మాకు ఇంత వరకు తెలియదా? అని తన ఆశ్చర్యమును వ్యక్త పర్చినది. నేను ముస్లింను, కాని నా కుటుంబమంతయు క్రైస్తవ ధర్మమునకు చెందినది. అందుకే వారు ముస్లింల మార్గదర్శనం కోసం మసీహ్ వచ్చునని, అప్పుడే వారు సన్మార్గాంను పొందెదరని స్వయముగా ముస్లింలే విశ్వాసాన్ని కల్గియున్నారని నన్ను హేళన చేస్తూ నన్ను నిస్సహాయురాలిగా చేస్తున్నారని తెల్పుచూ మీరు తప్పక కుండా మా గ్రామమునకు వచ్చి వారికి కూడ ఇస్లాంను గూర్చి ప్రసారం చేయమని వేడుకొనిరి. ఆ మహిళ కోరిక మెరకు కొన్ని సార్లు ముఖాముఖి నిర్వహించగా అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఆ గ్రామములో 227 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

మౌల్వీల ప్రభావం ఉన్న ప్రతి చోట వారు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అహ్మదియ్యత్ నుండి వెనుత్రిప్పుటకు ప్రయత్నిస్తుంటారు. అయినా కూడ ఆయా మౌల్వీల ఎత్తు గడలకు భిన్నముగా ప్రజలకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా అనుగ్రహిస్తుంటాడు. ఇలాంటి సంఘటనలు కూడ అనేకముగా గలవు. ఒక్కడ ఒక సంఘటనను గూర్చి వివరించెదను. జేంబియా దేశపు తూర్పు రాష్ట్రములోని ఒక పట్టణమైన మొపోరోకోసో ను గూర్చి ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి. ఈ పట్టణములో గత సంవత్సరమే జమాఅత్‌ను ఏర్పాటు చేయడమైనది. ఈ విషయం తెలుసుకున్న మౌల్వీలు ఒక సమావేశమును ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి వివిధ కులాల ప్రజలను ఆహ్వానించడం జరిగినది. అందులో ఒకరు ముహమ్మద్ సయీద్ గారు ఉన్నారు. వారికి జమాఅత్‌ను గూర్చిన అవగాహన యున్నది కాని వారు ఇంకా బైఅత్ చేయకుండిరి. ఆ సమావేశంలో ఒక మౌల్వీ ఇట్లు అనెను. మేము అహ్మదీయులను ఈ ప్రాంతములో ఏ విధముగా కూడ అభివృద్ధి చెందనివ్వము. అందుకే వారు చేరుకున్న ప్రతి చోటుకు వెళ్ళి వారిని భయభ్రాంతులకు గురి చేసి వారిని వెళ్ళ గొట్టవలెనని మేము తీర్మానించుకుంటిమి. ఒకవేళ వారు భయభ్రాంతులకు గురి అయ్యీ జమాఅత్‌ను వీడనిచో వారిని హతమార్చవలసి వచ్చినను మేము హతమార్చేదము. ఆ మౌల్వీలు ముహమ్మద్ సయీద్ గారితో మీరు కూడ అహ్మదీయులతో ఎలాంటి సంప్రదింపులు జరుపకూడదని హెచ్చరించిరి. ఒకవేళ నీవు ఆ జమాఅత్‌తో సంప్రదింపులు కొనసాగించినచో మేము ఎలాంటి చర్యకైనా వెనుకడుగు వేయమని హెచ్చరించిరి. వారి హేచ్చరికల మూలముగా ముహమ్మద్ సయీద్ గారు ఆ మౌల్వీల సమావేశ అనంతరం వారి కుటుంబ సమేతంగా జమాఅత్ అహ్మదియ్యలో చేరిరి. మీరు నన్ను భయపెట్టెదరా? ఫలితాన్ని చూడండి నేను జమాఅత్‌లో చేరెదను. భయభ్రాంతులకు గురి చేయు మౌల్వీల ఆ సమావేశం తరువాత మరో 25 మంది కూడ బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. భయభ్రాంతులకు గురి చేయడం వలన వారిపై సత్యము బహిర్గతమైనది. గతంలో ఉన్న అహ్మదీయులతో పాటు వీరి సంఖ్య కూడ పెరిగినది. ఈ పరిస్థితులే అల్ జజాయిర్‌లో నెలకొనుచున్నవి. అహ్మదియ్య పరిచయం పెరుగుచున్నది. అక్కడి ప్రజల అభిప్రాయం ఏమిటనగా అక్కడి ప్రజలలో అధికులు తప్పకుండా ఏదో ఒక రోజు పెద్ద ఎత్తునా జమాఅత్ అహ్మదియ్యలో చెరెదరు. ఇన్షా అల్లాహ్.

మరో క సంఘటనను గూర్చి వివరించెదను. తంజానియా అమీర్ గారిట్లు వ్రాసిరి: నయానిగారామాలో చాలా కాలం క్రిందటే జమాఅత్‌ను ఏర్పాటు చేయడం జరిగినది. కాని అక్కడ రెండు మూడు కుటుంబాలే ఉన్నాయి. ఈ సంవత్సరము (అనగా 2016) స్థానిక అహ్మదియ్యుల సహకారముతో అక్కడ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. పాల్గొన్నవారికి ఖిలాఫత్ అహ్మదియ్య శుభములను గూర్చి వివరించడం జరిగినది. ఫలితముగా ప్రజలకు ఖలీఫాను చూడాలనే కోరిక కల్గినది. ఆ ప్రజలు డిష్ మరియు టి.వి ఉన్నా ఒక అహ్మదియేతరుని వద్దకు వెళ్ళి ఒక్కసారి ఎం.టి.ఏ కార్యక్రమాలను చూపమని అడిగిరి. అందుకు ఆ వ్యక్తి ఎం.టి.ఏ కార్యక్రమాలను చూపించెను. ప్రజలు ఎం.టి.ఏ ద్వారా ఖలీఫతుల్ మసీహ్‌నీ వీక్షించిరి. ఈ విధముగా ప్రజలకు జమాఅత్ ప్రచారం చేయుటకు ఒక నూతన మార్గం లభించినది. కొన్ని రోజుల తరువాత మా ప్రచార బృంధం మరొకసారి ఆ గ్రామమునకు చేరుకున్నది. ఒక మౌల్వీ మా కార్యక్రమము మధ్యలో అల్లరి చేయుటకు ప్రయత్నించెను. ఈ సమావేశం సఫలం కాదని మేము భావించాము. కాని దేవుని మహిమ ఏ విధముగా ప్రదర్శితమైనదనగా, ప్రచార కార్యక్రమము తరువాత, ప్రశ్నోత్తరాల వేడుక కూడ ముగిసినది. అప్పుడు స్థానిక ప్రజలు వారు ఇంకా బైఅత్ కూడ చేయలేదు. ఆ మౌల్వీతో ఒకవేళ అహ్మదీయులు అవిశ్వాసులే అయినచో మేము కూడ అహ్మదీయులమే. నీవే ఈ గ్రామమును విడిచి పెట్టుము, అహ్మదీయులు ఈ గ్రామమును విడిచి వెళ్ళరని సమాధానం ఇచ్చిరి. మొత్తానికి మౌల్వీ యొక్క అల్లరి వలన ప్రజల దృష్టియంతయు జమాఅత్ వైపు మళ్ళినది. ఆ విధముగా 38 మందికి అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. నూతనంగా బైఅత్ చేసిన వారిలో ఒకరు తన కొంత స్థలమును మస్జిద్ కోసం కేటాయించెను. మరో నూతన అహ్మదీయుడు మా గృహము పెద్దగా యున్నందున మస్జిద్ నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు మా గృహమునే నమాజ్ సెంటర్ ఉపయోగించుమని అనుమతి నిచ్చెను. ఫలితముగా ప్రతి రోజు అహ్మదీయులు ఏకమై వారి గృహములో సామూహికముగా 5 పర్యాయముల నమాజులు సల్పుచున్నారు.

ఇలాంటి అనేక సంఘటనలు గలవు. కొన్ని ప్రాంతాలలో వ్యతిరేకత ద్వారా మరి కొన్ని ప్రాంతాలలో ఆశను చూపి అహ్మదీయులను అహ్మదియ్యత్ నుండి దూరం చేయుటకు ప్రయత్నించారు. కాని ఇది అల్లాహ్ తాలా యొక్క కార్యము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఇది ప్రతిరోజు అభివృద్ధి చెందుతూ ఉండును. కొన్ని చోట్ల ప్రజలు స్వయముగా జమాఅత్‌తో





EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 11 MAY 2017 Issue No. 19

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

పరిచయాన్ని పెంచుకొని జమాఅత్ అహ్మదియ్యను స్వీకరించడం జరుగుతుంది. వీటిని చూసినచో హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణులన్నియు సత్యమైనవేనని మనకు అర్థమవుతుంది.

ఒకచోట వారిట్లనిరి: “గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా స్వయముగా తన కార్యమును తాను చేసుకుంటూ పోవును. ..చల్లని గాలి వీస్తున్నది. అల్లాహ్ తాలా పనులు నెమ్మదిగా కొనసాగుతుంటాయి. ఒకవేళ మన వద్ద ఎలాంటి నిదర్శనము లేకున్నను నేటి కాలంమును చూసినచో క్రైస్తవ ధర్మమును అంతమొందించుటకు ఇంకా మసీహ్ ఎందుకు రాలేదని ముస్లింలు పిచ్చివారి వలే తప్పక అన్వేషించడం ప్రారంభించేవారు. ఒకవేళ ముల్లాల దృష్టిలో మానవుని శ్రేయస్సు, ప్రయోజనంను గూర్చిన ఆలోచనలు ఉన్నచో మనలను బాధలకు గురి చేయుచున్నట్లు ఇతర ముస్లింలను ఏ మాత్రం బాధలకు గురి చేసేవారు కాదు. మనకు వ్యతిరేకముగా ఫత్వాలు జారి చేసి వారు సాధించినది ఏమిటని ఒక్కసారి వారు ఆలోచించుకోవాలి. దేవుడు ఒక కార్యము కావాలని కోరకున్నచో దానిని ఎవరు కాకూడదని ఆశించెదరు. మన వ్యతిరేకులు కూడ మనకు సేవకులే, పనివారే. ఏ విదముగా మన సందేశమును వారు తూర్పు నుండి పడమర వరకు చేరవేయుచున్నారు. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 397–398, ప్రచురణ 1985, లండన్)

నేను ప్రస్తావించినటువంటి సంఘటణలను పాకిస్తాన్ మరియు అల్ జజాయిర్‌కు చెందిన అహ్మదీయులు కూడ వ్రాస్తున్నారు. వ్యతిరేకత వలన జమాఅత్ ప్రచారం రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. కావున అది అల్ జజాయిర్‌కు చెందిన దేశమైనా, పాకిస్తాన్ దేశమైనా, మరే ఇతర దేశమైనా మనము వ్యతిరేకులను గూర్చి అంతగా పట్టించుకోకూడదు. మన ప్రచారం ఆ వ్యతిరేకుల వలన అధికముగా కొనసాగుచున్నది. అహ్మదియ్యత్‌ను గూర్చిన ప్రచారం కూడ పెరుగుచున్నది.

వ్యతిరేకులు, ఉలమాలు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఈ హెచ్చరికను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. “ గుర్తుంచుకొనుము, ఒకవేళ మీరు నన్ను స్వీకరించనిచో మీరేనాడు కూడా రాభోవు వాగ్ధాతను పొందలెవు. నా సలహా ఏమిటనగా, నిష్టాపరతను చే జార్చుకొనకుము. భక్తి శ్రద్ధలతో ఈ విషయాలను గూర్చి ఆలోచించుము. ఏకాంతంలో ఆలోచించుము. చివరికి అల్లాహ్ తాలాతో దుఆ చేయుము. ఎందుకనగా అతడు దుఆలను స్వీకరించును.”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 176, ఎడిషన్ 1985)

ఒకవేళ సదుద్ధేశంతో దుఆచేసినచో అతడు తప్పక ఆలకించును. వారు అల్లాహ్ తాలాతో మార్గదర్శనం పొందువారిగా అల్లాహ్ తాలా వారిని తీర్చిదిద్దును గాకా!, అల్లాహ్ తాలా వారి హృదయాలను తెరుచును గాకా!. (ఆమీన్).

నమాజ్ తరువాత నేను గౌ॥ హాజి లోస్ ఫరీన్ హేన్స్ డేనిష్ అహ్మది గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. వారు రెండు రోజుల క్రితం మృతి చెందిరి. اناللہواناالیہراجعون వీరు జూన్ 28, 1929లో కొప్పన్ హేఘన్‌లో జన్మించిరి. ధార్మికముగా వీరు లోత్రన్ చర్చ్‌కుచెందినవారు. డెన్మార్క్‌కు చెందిన ప్రముఖ తత్వవేత్త మరియు డేనిష్ రిఫార్మర్ గ్రాండిట్ వింగ్ పట్ల చాలా ప్రభావితుడైనారు. భూసామ్య కుటుంబానికి చెందిన వారు. హెన్సన్ గారు 1951లె టెక్నికల్ యూనివర్సిటి డెన్మార్క్‌లో కెమికల్ ఇంజనీర్‌లో ఎం.ఎస్.సి పూర్తి చేసిరి. ఆ తరువాత మలేషియాలో ఉద్యోగం ప్రారంభించిరి. జనవరి 26, 1956లో ఇస్లాంను స్వీకరించిరి. వీరు ఇస్లాంను స్వీకరించడంలో గల బలమైన కారణం ఏమనగా వీరు ముస్లిం మహిళచే వివాహం చేసుకొనిరి. ఆ తరువాత వారు స్వయముగా ఇస్లాంను గూర్చి చాలా వరకు అన్వేషణ చేపట్టిరి. ఆ తరువాత మనస్పూర్తిగా ఇస్లాం బోధనలను ఆచరించడం ప్రారంభించిరి. 1964లో తన శ్రీమతితో పాటు మొదటిసారి హజ్ యాత్రను పూర్తి చేయుటకు అవకాశం లభించినది. వారు నమాజ్‌లో సదా ఓ అల్లాహ్! హజ్ సమయంలో జరిగిన లోపాలను, బలహీనతలను క్షమించుము, నేను ఆధ్యాత్మికముగా పరిపూర్ణత చెందిన తరువాత మరొకసారి హజ్‌కు అవకాశం కల్పించమని దుఆ చేసేవారు. వారి దుఆ వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించడంతో ఈ విధముగా పూర్తి అయినది. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప మరోసారి హజ్ చేయుటకు అల్లాహ్ తాలా వారికి భాగ్యమును చేకూర్చేను. అనేకసార్లు ఉమ్రా చేసిరి. 1965లో వీరి అనుబంధము జమాఅత్‌తో కొనసాగినది. హ(జ్రత్ చౌధ్రి జఫరుల్లా ఖాన్ గారు 1968లో వఖ్ఫే ఆర్జి ప్రణాళిక ప్రకారం డెన్మార్క్‌కు వెళ్ళినప్పుడు వీరు చౌధ్రి గారితో చాలా కాలం వరకు కలసి యుండిరి. అప్పటి వరకు వీరు బైఅత్ చేయకుంటిరి. కాని జమాఅత్ అహ్మదియ్య బోధనలను గూర్చిన విజ్ఞానం మాత్రం గలదు. కొన్ని ప్రశ్నలు వారి మనస్సులో కదులాడు చుండెను. 1969లో వీరు పాకిస్తాన్‌కు వచ్చిప్పుడు వీరు హ(జ్రత్ చౌధ్రి జఫరుల్లాహ్ ఖాన్ గారి ఇంట్లోనే ఉండేవారు. పర్యటణలో భాగంగా వారు రభ్వా కూడ వెళ్ళిరి. హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్‌తో భేటి కూడ జరిగినప్పుడు వారు తన మేథస్సులో కదులాడుచున్న కొన్ని ప్రశ్నలను అడిగి తెలుసుకొనిరి. ఆ భేటి ఫలితముగా అహ్మదియ్యత్ యొక్క వాస్తవికత కూడ నాకు తెలిసి వచ్చినది. ఆ తరువాత వారు ఏప్రిల్ 7,1969లో పర్యటణ నుండి తిరిగి వచ్చిన తరువాత తన బైఅత్ లేఖను హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ సన్నిధిలో పంపిరి. ఈ విధముగా వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఆ తరువాత వారికి ఖాదియాన్ వెళ్ళు అవకాశం కూడ లభించినది. అక్కడ వారు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధి వద్ద నిలబడి ఆం హ(జ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం గారి సలాం పంపించిరి. 1974 నుండి 88 జాతియ్య స్థాయిలో డెన్మార్క్ యొక్క ఆర్థిక శాఖ సెక్రటరిగా సేవలందించిరి. 1985లో హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌(రాభే (ర) వీరిని డెన్మార్క్ జమాఅత్ జాతియ్య అధ్యక్షులుగా నియమించిరి. 1927 నుండి1983 వరకు వీరు ఉప అధ్యక్ష గా సేవలందించిరి. హ(జ్రత్ చౌధ్రి జఫరుల్లా ఖాన్ గారు స్వేన్ హెన్సన్ గారిని గూర్చి ఇట్లు తెల్పిరి: వీరి శ్రీమతి మలాయా ముస్లింకు చెందినవారు. భార్యభర్తలిద్దరు కేవలం నామ మాత్రపు ముస్లింలే గాకా పద్ధతులన్నింటిని ఆచరించే వారు, పాటించేవారు.

వారికి పవిత్ర ఖుర్ఆన్ ను నూతనంగా ప్రచురించు భాగ్యము మరియు అనువాదము చేయు భాగ్యము లభించినవి. 1989లో డెన్మార్క్ అనువాదము గల పవిత్ర ఖుర్ఆన్ మరోసారి పరిశీలించి కంప్యూటరైజ్డ్ ప్రతిని ప్రచురించు భాగ్యము కూడ వీరికే దక్కినది. ఈ కార్యక్రమములో వీరికి ఎంతో విలువైన సేవ చేయు భాగ్యమును పొందిరి. 1986 నుండి గత రెండు సంవత్సరాల క్రితం వరకు అవకాశం లభించిన ప్రతిసారి వారు క్రమం తప్పకుండా ఇక్కడి జల్సాలో పాల్గొనేవారు. హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహు(రాభే (ర) గారి కాలములో అంతర్జాతీయ్య సమావేశ సదస్సు నిర్వహించబడేది. కావున వీరు హుజూర్ గారికి సహాయకులుగా కూడ సేవలందించు భాగ్యమును పొందిరి. వీరు సెకండే నూవియన్ దేశాలలో సంయుక్తముగా ప్రచురితమవుచున్న “ఆక్టివ్ ఇస్లాం” అను సంచికకు సంపాదకులుగా కూడ బాధ్యతలు చేపట్టిరి. 1981లో మెదటి సారిగా డెన్మార్క్ జమాఅత్ మజ్లిస్ అన్సారుల్లాహ్ ఉపశాఖకు జయీమే ఆలా ఎన్నికలు నిర్వహించగా, వీరు జయామ్‌గా ఎన్నుకోబడిరి. అలా వారు 1986 వరకు సేవలందించిరి. స్వేన్ హెన్సన్ గారి భార్య అమ్మదియ్యత్‌ను స్వీకరించ లేకుండిరి. పైగా అహ్మదియ్యత్‌ను చాలా వరకు వ్యతిరేకించే వారు. అయినా కూడా వారు తన శ్రీమతి పట్ల చాలా అన్యోన్యతను ప్రదర్శించిరి. అంతేగాకా జమాఅత్‌కు సేవలందించుటలో ఏలాంటి కొద్దిపాటి తేడా కూడా రానివ్వలేదు. క్రమం తప్పకుండా చందా చెల్లించేవారు. ఆర్థిక పరమైన త్యాగాలను లెక్కకు మించి చేసేవారు. అవకాశం లభించిన ప్రతి సారి జమాఅత్ అవసరాలను తీర్చుటకై జమాఅత్ అకౌంట్‌లో వేరుగా చందా చెల్లించేవారు. డెన్మార్క్ నుండి పదవి విరమణ చేసి వెళ్ళినప్పుడు తన కారును కూడ జమాఅత్‌కు అంకితము చేసిరి. వారి ఆర్థిక త్యాగాలను గూర్చి హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహు(రాభే (ర) ఒక లేఖలో ఇలా వ్రాసిరి. స్వేయిన్ మేన్సన్ గారి ఆర్థిక త్యాగాలు ఇతరులకు అదర్శముగా నిలుచును. వారిలో ప్రారంభము నుండే ఈ విధమైన త్యాగ స్ఫూర్తి ఉండేది. వారికి ఏ రోజు ఏ విషయంలో గుర్తు చేయవలసిన అవసరం లేకుండెను.

అల్లాహ్ తఆలా వారికి ఉన్నత స్థాయి కలిగించుగాక! వారి సతీమణి, కుమారులు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని, అహ్మదియ్యత్ ప్రకారము ఆమలు చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాకా! (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz